ప్రజాశక్తి

బుధవారం 11 సెప్టెంబర్ 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

కదిలిస్తే... కన్నీరే

- సర్వం కోల్పోయామని సింగ్‌నగర్ వాసుల ఆవేదన
- గృహోపకరణాలు బురదమయం
- రోజురోజుకు పెరుగుతున్న నష్టం అంచనాలు
- పూర్తిస్థాయిలో మెరుగుపడని పారిశుధ్యం



ఇంటి బయట పడేసిన వస్తువులు



దుకాణంలో తడిసిన బియ్యం



ఇంటి సామాగ్రి బురదమయం



వరద నీటిలోనే బట్టలు శుభ్రం



ప్రజాశక్తి-విజయవాడ

ఓ వైపు బుడమేరు... మరోవైపు కృష్ణానది చుట్టుముట్టి విజయవాడ నగరవాసులను అతలాకుతలం చేశాయి. పది రోజుల తరువాత వరద తాకిడి నుంచి బయటపడిన బాధితులు దీనావస్థలో కాలం వెల్లదీస్తున్నారు. ఆర్థికంగా నష్టపోయామంటూ కన్నీరు పెడుతున్నారు. వరద తగ్గిందనే ఆనందం కంటే... ఎలా కోలుకోవాలో తెలియక అల్లాడిపోతున్నారు. కళ్ల ముందే గూళ్లు చెదిరిపోయాయి... గృహోపకరణాలు పాడైపోయాయి... రోడ్లు ధ్వంసమయ్యాయి... వాణిజ్య వ్యాపారాలు తుడిచి పెట్టుకుపోయాయి... వాహనాలు పనికి రాకుండా పోయాయి... పశువులు కొట్టుకుపోయాయి... ఇలా వరద ముంపు ప్రాంతాల్లో ఏ ఒక్క బాధితుడిని కదిలించినా తమ ఆవేదనను చెప్పుకుంటూ కన్నీంటి పర్యంతమవుతున్నారు. ముంపు ప్రాంతంలో పనులు కోల్పోయి, ఇళ్లలోకి బురద రావడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో బాధితులు కొట్టుమిట్టాడుతున్నారు. వంట సామగ్రి,



సరుకులు, బియ్యం తడిసిపోయాయి. తాగునీటి కోసం ఇబ్బందులు తప్పడంలేదు. చాలా కాలనీలు బురదతో దుర్వాసన వెదజల్లుతున్నాయి. పారిశుధ్యం పూర్తిస్థాయిలో మెరుగుపడలేదు.

తేరుకుంటున్న సింగ్‌నగర్


ఇప్పుడిప్పుడే సింగ్‌నగర్ ప్రాంతం తేరుకుంటుంది. ప్రధాన రహదారులపై వరద నీరు లేకపోయినా... ఆయా డివిజన్లలోని సందులు, వీధుల్లో ఇళ్ల మధ్యలోనే రెండు అడుగుల నీరు ఇంకా నిలచే ఉంది. రాజీవ్‌నగర్, కండ్రిక, ఉడా కాలనీ, ప్రకాష్‌నగర్, ఎల్‌బిఎస్‌నగర్, శాంతి నగర్, సుందరయ్యనగర్, వైఎస్‌ఆర్ జక్కంపూడి కాలనీ తదితర ఏరియాల్లో ప్రధాన రహదారులపై ఉన్న నీటిని అధికారులు మోటార్లు, ఫైరింజన్ తదితర వాటి ద్వారా బయటకు పంపించే ఏర్పాట్లు చేశారు. అయితే నీరంతా (మిగతా 2లో)



పాడైపోయిన ఫ్రిజ్‌ను చూపుతున్న మహిళ

కొండ చరియలు విరిగిపడి వ్యక్తి మృతి

ఇద్దరికి గాయాలు



వార్త మెయిన్‌లో

నేడు కృష్ణాలో కేంద్ర బృందం పర్యటన

ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-గన్నవరం

ఇటీవల సంభవించిన అధిక వర్షాలు, వరదలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్రం బృందం కృష్ణాజిల్లాలో బుధవారం పర్యటించనుంది. ఈ సందర్భంగా కేంద్ర బృందం పర్యటించనున్న గన్నవరం, పెనమలూరు, కంకిపాడు, నందివాడ మండలాల్లోని వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ డికె బాలాజీ మంగళవారం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన పంటలు, ఆక్వా రంగానికి అధిక మొత్తంలో నష్టం వాటిల్లిందని, గృహాలు ముంపుకు గురయ్యాయని, ఈ నష్టాన్ని కేంద్ర బృందానికి వివరించేందుకు తాత్కాలిక రూట్ మ్యాప్‌ను సిద్ధం చేశామని చెప్పారు. గన్నవరం విమానాశ్రయంలోని సమావేశ మందిరంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కోసం ప్రొజెక్టర్, సౌండ్ సిస్టమ్, ఛాయా చిత్ర ప్రదర్శన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. తొలుత ఆయన రామవరప్పాడు ఇన్నర్ రింగ్ రోడ్డు సమీపంలోని ముస్తాబాద్ రహదారిని, గన్నవరం జాతీయ రహదారి వంతెన వద్ద బుడమేరు నదీ ప్రవాహాన్ని పరిశీలించారు. పెనమలూరు మండలంలో ముంపు ప్రభావంతో దెబ్బతిన్న వ్యవసాయ, ఉద్యాన పంటలు, ఇళ్లను కేంద్ర బృందానికి చూపించేందుకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌తో కలిసి పెదపులిపాక, ఎన్టీఆర్ నగర్‌లో కలెక్టర్ పర్యటించారు. నందివాడ మండలం జొన్నపాడు నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో బయలుదేరి వెళ్లి నందివాడ, తుమ్మలపల్లి గ్రామాలలోని వరద ముంపు పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు పి.పద్మావతి, డి.రాజు, జిల్లా వ్యవసాయ అధికారిణి ఎన్.పద్మావతి, గుడివాడ మున్సిపల్ కమిషనర్ సుబ్రహ్మణ్యం, డ్రైనేజీ శాఖ ఈఈ విజయలక్ష్మి, ఏపీ మైక్రో ఇరిగేషన్ పీడీ విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారి శివ ప్రసాద్, సర్వ శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.రాములునాయక్, గన్నవరం, పెనమలూరు, నందివాడ మండలాల తహసీల్దార్లు శివయ్య, గోపాల్‌కృష్ణ, మల్లిక పాల్గొన్నారు.



గన్నవరంలో బుడమేరును పరిశీలిస్తున్న కలెక్టర్

ఎన్యూమరేషన్ వేగవంతం

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ సృజన

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎన్యూమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. ఈ మేరకు ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడుతూ నష్ట గణాంకాల నమోదులో కచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని కోరారు.ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా యాప్‌లో వివరాలను నమోదు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు యాప్‌లో అప్డేట్ చేస్తున్న కొత్త అంశాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా బంద సభ్యులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే నోడల్ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కోరారు.



గృహోపకరణాల మరమ్మతులకు చర్యలు

విజయవాడ, పరిసర గ్రామాల వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం పలు విధాలుగా భరోసా కల్పిస్తోందని.. వరద కారణంగా ఇళ్లలో ఉపయోగించే ఎలక్ట్రానిక్ వస్తువులు పాడయ్యాయని, వీటిని మరమ్మత్తు చేయించుకునే విషయంపైనా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

ఎన్యూమరేషన్ వేగవంతం

నిర్వహించారని తెలిపారు. వరదలతో ప్రజల ఇళ్లలోని ఎలక్ట్రానిక్ వస్తువులు తడిచి పాడైపోయాయని.. ఈ నేపథ్యంలో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ కంపెనీలు సామాజిక బాధ్యతతో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల ఎలక్ట్రానిక్ వస్తువులు బాగు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఆయా ఎలక్ట్రానిక్ పరికరాల విడిభాగాలను రాయితీపై అందించాలని కూడా కోరినట్లు వివరించారు. కంపెనీల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి సేవలందిస్తామని తెలిపినట్లు వివరించారు. ఎలక్ట్రానిక్ పరికరాల కంపెనీలు అవసరం మేరకు ఉదారంగా సేవలు అందించడం వల్ల బాధిత ప్రజలపై ఆర్థికంగా ఒత్తిడి తగ్గుతుందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక సేవా కేంద్రాలను, సమాచార వ్యవస్థలను ఏర్పాటు చేసి ఈ విపత్కర పరిస్థితిలో బాధితులకు అండగా నిలవాలని కోరారు.

కదిలిస్తే... కన్నీరే



వెళ్లి పోతుండటంతో వరద నీటిలో ఇళ్లల్లో నుంచికొట్టుకొచ్చిన పరుపులు, దిండ్లు, ఇతర చెత్తా, చెదారం, వ్యర్థాలు మొత్తం రోడ్లపై పేరుకుపోయిన దానిని పారిశుధ్య కార్మికులు, ప్రొక్లైన్లు పెట్టి శుభ్రం చేయిస్తున్నారు. మరొక వైపున సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్ నుంచి పైప్‌లురోడ్డు, నున్న రోడ్డు వరకు డివైడర్లు, ప్రధాన వీధుల్లో కార్మికులతో బ్లీచింగ్, సున్నం చల్లించారు. ఇంకా సుందరయ్యనగర్ , ఎల్‌బిఎస్, రాజీవ్‌నగర్ ఇతర ఇరుకైన వీధుల్లో ఉన్న నీటిని తోడించే పనిలో కార్పొరేషన్ అధికారులున్నారు. ఎనిమిది డివిజన్లు, 30 వేల కుటుంబాలు, లక్ష మందికి పైగా ఉన్న సింగ్‌నగర్ ఏరియాలో వరద తాకిడికి గురైన ఫర్నీచర్, బియ్యం, గృహోపకరణాలు, ఇతర విలువైన సరుకులు, వస్తువులను ఇళ్లలో ఉన్న వాటిని బయటకు తీసి పడేసే పనిలో బాధిత ప్రజలున్నారు. ఎగువ ప్రాంతం బుడమేరు నుంచి వరద నీరు క్రమంగా తగ్గుతున్న పరిస్తితుల్లో ప్రజలు ఊపిరిపీల్చుకుంటున్నారు. ఇళ్లు, వీధులు శుభ్రం చేసుకునే పనిలో వరద బాధితులున్నారు. మరొక వైపున ఇంకా ఆయా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వరద నీటిని వివిధ మార్గాల ద్వారా బయటకు పంపించే పనిలో విఎంసి అధికారులున్నారు. శానిటేషన్ కార్మికులు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అత్యంత దుర్భరమైన పరిస్థితుల్లో కూడా బురద, మురుగు ప్రాంతాల్లో శానిటేషన్ పని చేస్తూ పలు రకాల అనారోగ్యాలకు గురిఅవుతున్నారు. వరదల్లో నష్టం అంచనాలు -ఎన్యూమరేషన్ ప్రక్రియలో రెవెన్యూ అధికారులతో కూడిన టీమ్‌లు డివిజన్లలోపని చేస్తున్నాయి. వరద బాధితులకు స్టౌవ్, ఇతర వంట సామాగ్రి, బట్టలు పంపిణీ ప్రభుత్వ యంత్రాంగం టీమ్‌లు ఆయా డివిజన్లలో నిర్వహిస్తున్నాయి. రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుంచి వచ్చిన వరద సహాయక చర్యలు ఇంకా నడుస్తూనే ఉన్నాయి.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి విజయవాడ వారి కోర్టులో

OS No. 508/2024

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
SMECCC, Vijayawada, Rep by
వాస దుర్గా ప్రసాద్ ..... వాది

AND

శ్రీ శ్రీనివాస డిజిటల్స్ రిప్ బై బాణావత్ లక్ష్మి, డోర్ నెం. 1-127, పొట్టిపాడు, ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా. .... ప్రతివాది

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన దావా నందు వాది అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా SMECCC, Vijayawada వారు పైన తెలపబడిన కోర్టు నందు ప్రతివాది శ్రీ శ్రీనివాస డిజిటల్స్ Rep by బాణావత్ లక్ష్మి అను వారిపై దావా దాఖలు చేసివున్నారు. ఎన్నిసార్లు శ్రీ కోర్టువారు సమన్లు పంపిన తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు కోర్టువారు ఈ యొక్క బహిరంగ ప్రకటనకు ఆజ్ఞ చేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన శ్రీ శ్రీనివాస డిజిటల్స్ Rep by బాణావత్ లక్ష్మిగారు 19-9-2024 న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టు నందు హాజరు కావలసినదిగా కోరుతున్నాము.

వాయిదాతేది : 19-9-2024
ఉదయం 10-30 గం.లకు

కిరణ్‌బాబు తగరం,
అడ్వకేట్,
ఐటిఐ కాలేజీ ఎదురు, విజయవాడ.
సెల్ నెం : **6300114939.**

SALE
IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) CUMADDL. CHIEF JUDICIAL MAGISTRATE AT GANNAVARAM
E.P.No.1/2020 IN O.S.No.240/2019

Between:
Angadala Naga Raju, S/o. Venkat Rao, Hindu | aged 35 yrs, agriculturist, Krishnapuram village, Pamidimukkala Mandal, J.C.J.C. Vuyyuru .. D.H.R.

And

Angadala Sri Krishnamma, W/o. Perayya, Hindu aged 68 yrs, properties, Door No. 1-116, Krishnapuram village, Pamidimukkala Mandal, J.C.J.C. Vuyyuru .. J.D.R.

ఈ నెంబరులో డిక్రి బాకీ J.D.R. మీద రాబట్టు కొనుటకుగాను యీ దిగువ షెడ్యూలు ఆస్థి వేలం నిమిత్తం ది.30-09-2024వ తేదీకి వాయిదా వున్నది. కనుక వాయిదా రోజు ఉదయం గం. 10-30 లగాయతు పై కోర్టు వారి యెదుట వేలం జరుగును. కనుక పాటదారులు పాటలో పాల్గొన వచ్చును.

షెడ్యూలు

కృష్ణాజిల్లా, పామర్రు సబ్ రి॥ వారి యిలాకా పమిడి ముక్కల మండలం, కృష్ణాపురం గ్రామ పంచాయితీ ఏరియాలో చేరినటువంటిన్ని యీ నెంబరు J.D.R కు సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో యున్నటువంటిని యీ నెంబరు డిక్రీ బాకీ క్రింద జప్తు కాబడి వేలము కావలసిన స్థిరాస్థి వివరం

ఆర్.యన్.నెం.180/2రు పూరా య.3-42శెంట్లులో య.0-50 శెంట్లులో పడమర దిశవైపు య.0-20 శెంట్లు మినహాయించి మిగతా య.0-30 శెంట్లు శేరీ వల్లం భూమికి హద్దులు
తూర్పు : ముప్పిరిశెట్టి రమేష్ గారి భూమి
దక్షిణం : డొంక మార్జిన్
వడమర : మల్లిబోయిన విజయలక్ష్మి గారి భూమి
ఉత్తరం : జాయింటు వంటబోది.
యీ హద్దుల మధ్య య.0-30శెంట్లు శేరీ వల్లం భూమి
D.H.R.Value : Rs.3,00,000/-
Amin's value : Rs.6,00,000/-
భూమి శిస్తు య. 1కి రూ.2,000/-లు
N.B. :- పామర్రు సబ్ రి ॥ ఆఫీసులో ది.01-01-1993 నుండి 13-7-2022వ తేదీ వరకు ఇ.సి. తీసుకోవడమైనది.

ఇ.సి.దాఖలా 8/23 ఎంట్రీ ప్రకారము ది.30-06-2016వ తేదీన జె.డి.ఆర్. వద్ద మల్లి బోయిన విజయలక్ష్మిగారు య.0-50 శెంట్లులో వడమర వైపున య.0-20 శెంట్లు క్రయ పొందినందున మిగతా య.0-30 శెంట్లు షెడ్యూలు ఆస్తిని వేలము తీసుకుని వచ్చుచున్నందున Free of Encumbrance గా వేలము కావలెను.

ఇ.సి. దాఖలా 18/23 ఎంట్రీ ప్రకారము ది.19-2-2003వ తేదీన జె.డి.ఆర్. పేర అంగడాల పేరయ్యగారు Gift Settlement Deed వ్రాయించి యిచ్చుట ద్వారా జె.డి.ఆర్. కు హక్కు సంక్రమించి నందున Free of Encumbrance వేలము కావలెను.

వేలం తేది: 30-09-2024
గన్నవరం

ఇట్లు
పులి కేశవబాబు
Advocate for D.H.R.
అడ్వకేట్, పామర్రు.
సెల్ నెం.**9885588730**

IN THE COURT OF THE VII TH ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
O.S. 88/2023

Between :
Alla Srinivasa Reddy & others ..... Plaintiff

AND

6) Endreeddy Bolla Reddy S/o Karunakar Reddy R/o 250E, Beatrice ave mountain house, CA-95391 C/o Endreddy Karunakar Reddy R/o H.No. 3-155, East Bazar, Near Boddurai Centre, C/o B.C. Hostel, Phirangi puram- 522 529.

ఈ నెంబరు దావాలో సదరు 6వ ప్రతివాదికి కోర్టువారు ఎన్నిసార్లు దావాసమన్లు పంపించిన అందుకొనని కారణంన తమ కోర్టువారు పేపరు పబ్లికేషన్ ఆర్డర్ పాస్ చేసియున్నారు. సదరు 6వ ప్రతివాది ది. 14-10-2024 తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారు ఎదుట హాజరై ఆక్షేపణలు వున్న తెలుపుకొన వలెను. లేనియెడల వారి పరోక్షమున దావా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా : 14-10-2024

డా॥ డి.వి.రమణారెడ్డి,
పి.శ్రీనివాసరావు,
అడ్వకేట్స్, విజయవాడ.

16వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు : నందిగామ
Gwop No:56/2024

Between:
చుండూరు సీతారామమూర్తి ... పిటిషనర్

మరియు

Nill ... రెస్పాండెంట్

ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి మండలం, వత్సవాయి గ్రామ పంచాయతీ లో ఆర్.ఎస్. నెం. 356/2 య. 2.61 సెంట్లు, ఆర్.ఎస్. నెం. 354లో య. 1.55 సెంట్లు, ఆర్.ఎస్.357/2 య.0.48 సెంట్లు, ఆర్.ఎస్. 140/బి య. 0.38 సెంట్లు, ఆర్.ఎస్. నెం. 357/2లో య. 0.26 సెంట్లు మరియు ఆర్.ఎస్. 359/4 లో య. 0.04 సెంట్లు వత్సవాయి మండలం వేములనర్వ గ్రామంలో ఆర్.ఎస్. నెం. 9 లో య. 4.87 సెంట్లు విక్రయించి అందుపై వచ్చు క్రయ ధనమును మైనరు య్నెక్క అనగా గోళ్లమూడి శ్రీ కృష్ణ దత్త సాయి యొక్క ఖర్చులు, పోషణ, స్కూలు, కాలేజి ఫీజులు వగైరా నిమిత్తము మేజర్ అయ్యేంత వరకు విత్ డ్రా చేయుటకు మైనరు తల్లిదండ్రులు చనిపోయినందున గార్డియన్ అయిన తాతయ్య అనగా పిటిషనర్ కు పర్మిషన్ ఇప్పించమని కోరుచూ పిటిషనర్ పై నంబరు పిటిషన్ దాఖలు చేసి ఉన్న యెడల ది. 13-9-2024వ తేది ఉదయం గం. 10.30 ని. లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై వారి ఆక్షేపణలు తెలియ పర్చవలెను. లేని యెడల పరోక్షమనందు తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియ జేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఆదేశానుసారం) **ఇట్లు**

ములగాల రవి కుమార్, నిడదవోలు,
అల్లి బోయిన కేశవ కుమార్,
నందిగామ **బొమ్మిశెట్టి ఫణి కుమార్,**
ది.09-09-2024 **న్యాయవాదులు, నందిగామ**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో
OS No 42/2019

Between :
అప్పన నరసింహారావు ..... వాది

మరియు

1.సింగంశెట్టి బ్రహ్మయ్య (Died)
2.సింగంశెట్టి సులోచన
3.సింగంశెట్టి ప్రసాదు
4.గుండు ప్రియాంక
5.పసుపులేటి ప్రసన్న ... ప్రతివాదులు

D4 :- గుండు ప్రియాంక W/o లక్ష్మణ్ కుమార్, గృహిణి, R/o బ్రాహ్మణ వీధి, సత్యనారాయణపురం, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.
D5:- పసుపులేటి ప్రసన్న W/o సుదీర్, D/o సింగంశెట్టి బ్రహ్మయ్య, గృహిణి, R/o, చేపల మార్కెట్, పంజా సెంటర్, వన్ టౌన్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది మీద ప్రోనోట్ దావా దాఖలు చేసి యున్నారు.సదరు దావాలో 4,5 ప్రతివాదులకు శ్రీ కోర్టు వారి నుంచి ఎన్నిమార్లు దావా సమన్లు నిమిత్తము బేటాలు కట్టినను సదరు దావా సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు పై కోర్టు లో ది. 17.9.2024వ తేదీన ఉదయం గం. 10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా కాని హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేయగలరనియు, లేని యెడల మీకు పరోక్షంగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 17.09.2024

ఇట్లు
భండారు శుభాకరరావు,
న్యాయవాది, నందిగామ. ఎన్టీఆర్ జిల్లా.
సెల్ నెం. **9848316059.**

పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ గ్రామ వాస్తవ్యులు మోకా జయచంద్ర తండ్రి మోహన కృష్ణ సంబంధించిన పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినవి. పదవ తరగతి సర్టిఫికెట్ నెటం. 2212123628. సెప్టెంబర్ 8వ తేదీన ఇంటి నుండి జిరాక్స్ నిమిత్తము గాందీసెంటర్‌కు బైక్‌పై వెళ్లుచుండగా మార్గమధ్యంలో సర్టిఫికెట్ జారి పోయినది. సదరు పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్ దొరికిన యెడల సెల్ నెం.9550068838 కు ఫోన్ చేసిఅందజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో
I.A. NO. 287/2024 OS NO. 348/2016

Between :
1) దొంతిరెడ్డి కృష్ణారెడ్డి (డైడ్)
2) దొంతిరెడ్డి నాగేశ్వరరెడ్డి (డైడ్)
మరియు ఇతరులు .... పిటీషనర్లు / వాదులు

మరియు

1) బొమ్మారెడ్డి మంగమ్మ (డైడ్) మరియు ఇతరులు .... రెస్పాండెంట్సు / ప్రతివాదులు

టు,
ఆర్ 5) చామల శీతారావమ్మ, భర్త : సుబ్బారెడ్డి, డోర్ నెం. 11-74, మైలవరం, కృష్ణాజిల్లా.

పై నెంబరు I.A. No. 287/2024 in OS No. 348/2016లో శ్రీ కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసు ప్రజాశక్తి పేపరులో ప్రకటన ద్వారా పంపమని ఉత్తర్వులు జారీ చేసి ది. 23-9-2024కి వాయిదా వేసియున్నారు. కావున మీరు ది. 23-9-2024 వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలసివున్నది. లేనియెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

వాయిదా : 23-9-2024
విజయవాడ.
ది.9-9-2024

వై.వి.హనుమంతరావు,
న్యాయవాది,
కస్తూరిబాయిపేట, విజయవాడ-10.
సెల్ నెం: **9866226486**

IN THE COURT OF THE 2nd ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISON) AT VIJAYAWADA
O.S. No. 1509/2022

Between :
State Bank of India NTR Circle Branch, Represented by its Branch Manager, Vijayawada ..... Plaintiff

And

Kaduluri Durga Krishna ..... Defendant

Address :
D1 : Kaduluri Durga Krishna, S/o Nageswara Rao, Hindu, residing at D.No. 24-180, Bhimarajugutta, Ibrahimpatnam, Krishna District - 521456

పై నెంబరు దావాలోని ప్రతివాదికి దావా సమన్లు శ్రీ కోర్టువారు పబ్లికేషన్ ద్వారా ఆర్డరు వేసియున్నారు. కావున సదరు ప్రతివాది అయిన కదులూరి దుర్గా కృష్ణ, ది. 23-9-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ముందు ప్రత్యక్షంగా గానీ, లేదా వకీల్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 23-9-2024

V.Raja Suresh, Advocate,
D.No. 41-18-53, Krishna Lanka,
Vijayawada-13. Cell No. 9346221022

గ్రామపంచాయతీ కార్యాలయం, బండిపాలెం

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, బండిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో 2024-25 సం॥నకు అనగా ది. 01-04-2024 నుండి ది.31-03-2025 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు గాను ది. 15-3-2024 సాయంత్రం 5 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడి, 18-3-2024 తేదీ ఉదయం 11 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ-1	2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు	1000/-
2.	వీధి దీపాల నిర్వహణ-1	2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు	1000/-
3.	పారిశుధ్య పనులు-3	2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు	1000/-
	మొత్తం - 5		

నోట్ : ఇతర వివరములు షరతులకు ఈ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొన గలరు.

సం॥ శ్రీమతి నెమలి వెలిశమ్మ
సర్పంచ్,
గ్రామపంచాయతీ,బండిపాలెం

సం॥ ఎ.శ్రావణ్‌కుమార్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ,బండిపాలెం

గ్రామపంచాయతీ కార్యాలయం, అనుమంచిపల్లి

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, అనుమంచిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 2024-25 సం॥నకు అనగా ది. 01-04-2024 నుండి ది.31-03-2025 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు గాను ది. 15-3-2024 సాయంత్రం 5 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడి, 18-3-2024 తేదీ మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ-1	2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు	1000/-
2.	వీధి దీపాల నిర్వహణ-1	2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు	1000/-
3.	పారిశుధ్య పనులు-3	2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు	1000/-
	మొత్తం - 5		

నోట్ : ఇతర వివరములు షరతులకు ఈ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొన గలరు.

సం॥ శ్రీమతి పానుగంటి లక్ష్మిత్రివేణి
సర్పంచ్,
గ్రామపంచాయతీ, అనుమంచిపల్లి

సం॥ ఎస్‌కె.చందాసాహెబ్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, అనుమంచిపల్లి

గ్రామపంచాయతీ కార్యాలయం, భీమవరం

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, వత్సవాయి మండలం, భీమవరం గ్రామపంచాయతీ పరిధిలో 2024-25 సం॥నకు అనగా ది. 01-04-2024 నుండి ది.31-03-2025 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు గాను ది. 15-3-2024 సాయంత్రం 5 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడి, 18-3-2024 తేదీ ఉదయం 11 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ-1	2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు	1000/-
2.	వీధి దీపాల నిర్వహణ-1	2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు	1000/-
3.	పారిశుధ్య పనులు-3	2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు	1000/-
	మొత్తం - 5		

నోట్ : ఇతర వివరములు షరతులకు ఈ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొన గలరు.

సం॥ కారుపాటి మాధురి
సర్పంచ్,
గ్రామపంచాయతీ, భీమవరం

సం॥ ఎస్‌కె.చందాసాహెబ్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, భీమవరం



గుడివాడలో ముంపు బాధితులకు సహాయం



అవనిగడ్డ మండలంలో గడ్డి అందిస్తున్న దృశ్యం

బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్యూర్ పీపుల్ ఫర్ అర్చన అండ్ రూరల్ ఎడ్యుకేషన్ స్థాపకులు పైలా తాళ్లూరి అర్చన పూ రణి ఆధ్వర్యంలో దక్షిణ చిరువోలు లంక వరద బాధితులు 250 కుటుంబాల వారికి సాయం అందజేశారు. మంగళవారం చిరువోలంక గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా రూ నాలుగు లక్షల విలువైన దుప్పట్లు, చీరలు, నైటీలు, ఐదు కిలోల నాణ్యమైన బియ్యం 9 రకాల నిత్యవసర సరుకులు చాపలు తమ వంతు సహాయంగా అందజేశారు. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, సంస్థ నిర్వాహకులు కాంతి శ్రీ కొంకంటి స్నేహలత, సారిక పాల్గొన్నారు

పశువుల మేత అందజేత : వరదల కారణంగా మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో వరి గడ్డివాములు నీట మునిగి పోవడంతో పశువు లు ఆకలితో అల్లాడిపో వటంతో పశువుల ఆకలి తీర్చేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కు ర్తి శ్రీనివాస్ ముందుకు వచ్చారు. ప్రాంతంలో గడ్డి కొరత తీవ్రంగా ఉండటంతో బయట ప్రాంతాల నుంచి ఎండు గడ్డి తెప్పించి శ్రీనివాస్ మంగళవారం సాయంత్రం పులిగడ్డ పల్లెపాలెం ప్రాంతంలో రైతులకు అందజేశారు. దాదాపు 150 కట్టల గడ్డిని రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరుడు విక్కు ర్తి రాంబాబు, పున్నయ్య చౌదరి, పులిగడ్డ చంద్ర, గ్రామ మాజీ సర్పంచ్ హాజీ బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపెదపారుపూడి : వరద బాధితుల సహాయార్థం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం పెదపారుపూడి తరపున ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే వరద బాధిత పశువుల మేత సహాయార్థం కూడా విజయవాడలోని సింగ్ నగర్ ప్రాంతంలో పశువులకు మేత నిమిత్తం ఒక ట్రాక్టర్ వరి గడ్డిని ఉచితంగా పంపుతున్నట్లు ఆ సంఘం నాయకులు మంగళవారం తెలిపారు. అదేవిధంగా ఆ గ్రామ ప్రముఖ రైతు చెరుకూరి మల్లికార్జున్ రావు కూడా స్పందించి విజయవాడ వరద బాధిత పశువులకు ఒక ట్రాక్టర్ వరిగడ్డిని ఉచితంగా తరలించినట్లు నిర్వాహకులు వివరించారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** కృష్ణానది వరదలకు నియోజకవర్గంలో 4,055 ఎకరాల్లో ఆక్వా చెరువులకు నష్టం కలిగిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. మంగళవారం మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లిలో చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఆక్వా రైతులు తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలకు నియోజకవర్గంలో 4,055.19 ఎకరాల్లో ఆక్వా చెరువులకు నష్టం కలిగిందన్నారు. 126 బోట్లు, 520 వలలు దెబ్బతిన్నాయన్నారు. నాగాయలంక మండలంలో 1,445 ఎకరాల చెరువులు, 51 బోట్లు, 408 వలలకు నష్టం కలిగిందన్నారు. నియోజకవర్గంలో ఆక్వా రంగానికి జరిగిన నష్టం ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

ముంపు ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు మండలం పెద్దపులిపాక, యనమలకుదురు, చోడవరం గ్రామాలలో వరద నష్టంపై కేంద్ర కమిటీకి నివేదిక ఇవ్వడానికి ముంపు గ్రామాలను పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో కలిసి కలెక్టర్ డికె బాలాజీ మంగళశారం పర్యటించారు. కంకిపాడు మండలం కాసరనేనివారి పాలెం, మద్దూరు గ్రామాలలో కూడా పర్యటించారు. ఈ క్రమంలో రైతులు వరద నష్టపరిహారం పసుపు, చెరుకు పంటకు ఇస్తున్నారని, కంద పంటకు ఎన్నిసార్లు వరదలు వచ్చినా ఇవ్వటం లేదని కలెక్టర్ దృష్టికి రైతులు తీసుకెళ్లారు. కలెక్టర్‌తో పాటు ఆర్డీవో రాజు, తాసిల్దార్ భవన్ నారాయణ, ఆర్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ఘంటసాల : ముంపు ప్రభావిత గ్రామాల్లో డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి కషి చేస్తామని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డ్రైనేజీ శాఖ ఉన్నత అధికారులకు ఫోన్ ద్వారా సూచించారు. మంగళవారం ఆయన ఘంటసాల మండలం లంకపల్లి, పూషడం రోడ్డు, యండకుదురు, జీలగలగండి, చల్లపల్లి మండలం మాజేరుల్లో ముంపు బారిన పడిన పంట పొలాలు పరిశీలించారు. అయినంపూడి డ్రైనేజీని వంతెనపై నుంచి పరిశీలించి రైతులతో మాట్లాడారు. యండకుదురు వద్ద అయినంపూడి డ్రైనేజీలో కలిసే లంకపల్లి డ్రైనేజీలో ముంపు మళ్ళింపు కోసం రైతులు తూములు వేయించుకుంటున్న పనులను పరిశీలించారు. అయినంపూడి డ్రైనేజీ, లంకపల్లి డ్రైనేజీలను పూర్తి స్థాయిలో అభివద్ధి చేయాలని అధికారులకు సూచించారు. జీలగలగండి వద్ద కిక్కిస పెరిగి సమస్యగా మారిన డ్రైనేజీ పరిశీలించారు. ఈ డ్రైనేజీ అభివద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

వరద బాధితులను ఆదుకుంటాం : వెనిగండ్ల

ప్రజాశక్తి-గుడివాడ : ప్రకతి విపత్తులో ఇల్లు మునిగి పంటలు పోయి రోడ్లు, తాగునీటి వ్యవస్థలు నాశనమై కష్టాల్లో ఉన్నవారికి మనమందరం బాసటగా నిలవా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ నియోజకవర్గంలోని వరద బాధితుల పునరావస కేంద్రాలలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం మధ్యాహ్నం పర్యటించారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రాల్లోని ప్రజలతో కేంద్రాల్లో అందిస్తున్న సౌకర్యాల వివరాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం నందివాడ హైస్కూల్లోని ప్రభుత్వ పునరావాస కేంద్రంలో ముంపు బాధిత ప్రజలతో కలిసి ఎమ్మెల్యే రాము భోజనం చేశారు.

కూరగాయలు వితరణ : వెలమ సంక్షేమ సంఘంచే వరద ముంపుతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కూరగాయలు వితరణగా అందించడం అభినందనీయమని సంఘం గౌరవ అధ్యక్షుడు డా॥ గోర్జి సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ నుండి గుడివాడ రూరల్ మండలంలోని పలు గ్రామలతో పాటు మోపర్రుకు వెలమ సంక్షేమ సంఘం హైదరాబాద్, గుడివాడ వెలమ సంక్షేమ సంఘంచే దాతల సహాయంతో ఒక ట్రాక్టర్‌లో 20 టన్నుల పది రకాల కూరగాయలను పంపించారు.అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి సభ్యుల సహకారంతో మంగళవారం నందివాడ బుడమేరు ముంపు బాధితులకు భోజనాలను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు నల్లారి శేషగిరిరావు, టిడిపి నాయకులు కామే పల్లి తులసిబాబు, టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు పాల్గొన్నారు.

వరదబాధితులకు రూ.25వేలు వితరణ

మానవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వరదలలో సర్వ కోల్పోయిన వారికి సంస్థ సభ్యులైన బొప్పన రామారావు, అనసూయవతి దంపతులు 25వేల రూపాయలు వితరణగా అందించారు. మంగళవారం నందివాడ మండలంలోని పెద్ద లింగాల గ్రామంలో రైతు భరోసా కేంద్రం, సచివాలయంలో ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం రాత్రి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల ప్రెసిడెంట్ మురళి , సంస్థ సభ్యులు చైర్మన్ వేణుగోపాలరావు, ఉమ్మడి కష్ణా జిల్లా ప్రెసిడెంట్ దండమూడిజయలక్ష్మి, ప్రెసిడెంట్ గోపి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సీతారామస్వామి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని చాగంటిపాడు శివారు పిల్లి వానిలంక గ్రామంలో వరద బాధితులకు దాతలు చెక్క ఉదయ్, చక్క ఆంజనేయులు, కళ్ళం వంశీకష్ణారెడ్డి, శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంగళవారం నిత్యావసర సరుకుల కిట్టులను పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా చేతుల మీదుగా అందజేశారు. బియ్యం, గుడ్లు, నిత్యవసర సరుకులతో కూడిన 75 కిట్లను బాధితులకు అందించారు. మండల టిడిపి అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్,ఉప్పులూరి గోపాలకష్ణ, మట్ట అమత బాబు తదితరులు పాల్గొన్నారు.

చెరకు పంట పరిశీలన

ప్రజాశక్తి-పమిడిముక్కల : అకాల వర్షాలకు రైతులు చెరుకు పంట దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసు కోవాలని వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి అన్నారు. మంగళవారం పమిడి ముక్కల మండలంలోని మర్రివాడ, కపిలేశ్వరపురంలో పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరుకులో అధిక దిగులు రావడానికి శశిరక్షణ చర్యలు తీసుకోవాలని ఉయ్యూరు వ్యవసాయ శాస్త్రవేత్త సుధారాణి అన్నారు. ఘంటసాల వ్యవసాయ అధికారి పద్మావతి, రైతు భరోసా కేంద్రం సభ్యులు మండల్ నాయకులు పాల్గొన్నారు.

పెనమలూరు : సిపిఎం ఆధ్వర్యంలో మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆర్థిక సహయంతో యనమలకుదురు నుంచి చోడవరం వరకు కరకట్ట వెంబడి ఉన్న వరద బాధితులు మొత్తం వెయ్యి మందికి భోజనం ఏర్పాటు చేశారు. మాకినేని బసవ పున్నయ్య కేంద్రం బాధ్యులు పిన్నమనేని మురళీ, మేనేజింగ్ ట్రస్ట్ పెనుమత్స మధు, పిన్నమనేని విజయ, సిపిఎం తాడిగడప నాయకులు ఖాసీం మస్తాన్ వలీ, త్రిమూర్తులు, బాబు మాధవ, పాపారావు, మహిళా నాయకులు పాతాళ లక్ష్మీ సేవలందిస్తున్నారు.

ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణకు నిరసనగా ధర్నా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ ప్రైవేటీకరణను ఆపాలని మంగళవారం స్థానిక రేవతి సెంటర్లో ఎఐటియు సి, సిఐటియు, ఏఐఎఫ్‌టి యు న్యూ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ టి యు ,జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కరోనా టైములో కొన్ని వేల మందికి ఆక్సిజన్ సప్లై చేసి ఎన్నో ప్రాణాలను నిలబెట్టిందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా పోరాటం చేస్తుంటే ఏదో తాత్కాలికంగా చర్చలు జరిపి పరిష్కారం చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు సంస్థలకు కారు చౌకగా అమ్మటానికి చూస్తున్నా యన్నారు. ఇప్పటికైనా ఆ ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని లేదంటే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చింరించారు. ఏఐటియుసి జిల్లా నాయకులు లింగం ఫిలిప్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పోలినాయుడు కోశాధికారి బూరా సుబ్రహ్మణ్యం మండల కార్యదర్శి సిహెచ్ జై రావు ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ నాయకులు కే రాజారావు ఎల్ఐసి రిటైర్ ఎంప్లాయిస్ ధనుంజయరావు,యూనస్ ,తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న దృశ్యం

బాధితులకు విరాళం సేకరణ

ప్రజాశక్తి-బంటుమిల్లి : వరద బాధితుల సహాయార్థం బంటుమిల్లిలో రైతు సంఘం ఆధ్వర్యంలో విరాళాలు మంగళవారం సేకరించారు. మొత్తం 16,580 రూపాయలు వసూలయినట్లు నాయకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ , బొడ్డు నాగరాజు , పొదిలి వెంకన్న లు పాల్గొన్నారు.





సిపిఎం బృందం పర్యటన

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇటీవల కృష్ణానది వరద ఉధృతికి మండలం లోని నదీ పరివాహక గ్రామాలైన వెలివోలు నిమ్మగడ్డ, నడకుదురు, నాదెళ్ల వారి పాలెం రైతులకు చెందిన లంక భూముల్లో వాణిజ్య పంటలు పసుపు, కంద, అరటి తోటలు, మలబరి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కొత్త మాజేరులో పంట పొలాలు ముంపుకు గురికాగా పల్లెపాలెం, ఎన్టీఆర్ నగర్ కాలనీలో ఇళ్లలోకి నీరు ప్రవేశించడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. మంగళవారం నీట మునిగిన గృహాలను సిపిఎం బృందం పరామర్శించి బాధితులకనుండి నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరదకు దెబ్బతిన్న ఇళ్ల మరమ్మతుకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పర్యటనలో సిపిఎం మండల పార్టీ కార్యదర్శియద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్ల, వేముల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

హంసలదీవిలో నాయకుల పర్యటన

ప్రజాశక్తి-కోడూరు : హంసలదీవిని మంగళవారం కోడూరు మండల జనసేన పార్టీ నేతలు, పరిశీలించారు. ముందుగా సంగం వద్ద గల కష్ణవేణి మాత విగ్రహానికి, పాదాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నేతలు మాట్లాడుతూ వైసిపి ఐదు సంవత్సరాల పరిపాలనలో సాగర సంగమ ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. మండల పార్టీ అధ్యక్షులు మర్రి గంగయ్య ఉమ్మడి కష్ణాజిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, మాజీ బ్యాంక్ చైర్మన్ పూతబోయన కరుణకుమార్, పాల్గొన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు స్మార్ట్ మీటరు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు సబ్డివిజన్ డిప్యూటీ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీరు ఎంవీవీ రామకష్ణ మాట్లాడుతూ డివిజనల్ ఎగ్జిగ్యూ టివ్ ఇంజనీరు డి. కష్ణనాయక్ పర్యవేక్షణలో ముందుగా ప్రభుత్వకార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నా మన్నారు. సెక్షన్ ఇంజనీర్లు జె. నాగమల్లేశ్వరరావు, బి.దేవదాసు, ఎస్వీవీ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవీరగణపతిగా దర్శనం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా 4వ రోజు శ్రీ వీర గణపతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో ప్రసాద్, దేవస్థాన ధర్మకర్తల ఉత్సవ కమిటి చైర్మన్ సాయిన రాజేష్, సభ్యులు శలంకాయల లీలాకుమార్, లోయ వాసు, వికృతి పోతురాజు, పంచుమర్తి శ్రీనివాసరావు, ఎరికిపాటి సుశీల, వీరమాచినేని శైలజ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులకు రిమాండు

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామానికి చెందిన కన్నెగంటి రామభూషణం హత్య కేసులో నిందితులను నూజివీడు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ కు ఆదేశించారని సీఐ సత్యనారాయణ మంగళవారం తెలిపారు. నాగభూషణంను కర్రతో తల మీద కొట్టి హత్య చేసిన కేసులో ముద్దాయిలైన అతని భార్య నాగశిరోమణి, అత్త అవిరినేని ఝాన్సి లక్ష్మీలను అరెస్ట్ చేసి నూజివీడు కోర్టు నందు హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు చెప్పారు. ఎస్సై జనార్దన్ నిందితులను అరెస్టు చేశారని తెలిపారు.


గన్నవరం మండలం కేసరపల్లిలో పాడైన వరిపంట


వత్సవాయి మండలంలో పొలాల్లో మేట వేసుకున్న ఇసుక


ఇబ్రహీంపట్నంలో సిపిఎం ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు


వరద బాధితుల సహాయార్థం సిహెచ్ బాబురావుకు సాయం అందిస్తున్న దృశ్యం



జగ్గయ్యపేట మండలంలో విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు


భవానీపురంలో వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్న మాజీ మంత్రి వెలంపల్లి


వాంబేకాలనీలో ఆహార పంపిణీ కేంద్రాన్ని పర్యవేక్షిస్తున్న ఎంబివికె ట్రస్టు చైర్మన్ పి.మధు, కార్యదర్శి పి.మురళీకృష్ణ

వరదతో తీవ్ర నష్టం

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
బుధవారం
11 సెప్టెంబర్ 2024


విజయవాడలో ముంపులోనే ఉన్న కాలనీ


విజయవాడలో వరద నీటిని తోడుతున్న దృశ్యం




విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద బోట్లను తీస్తున్న దృశ్యం




సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోజనం వద్ద బారులుతీరిన బాధితులు








బుడమేరు కట్ట పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు


ఆహార పంపిణీ కేంద్రంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు


విజయవాడలోని ఓ పాఠశాలలో బురదమయంగా ఉన్న దృశ్యం


విజయవాడలో ఇంకా వరద నీటిలోనే...


విజయవాడలో రేషన్ సరుకులు తీసుకుంటున్న వరద బాధితులు


పుస్తకాలు ఆరబెట్టుకుంటున్న విద్యార్థినీ


విజయవాడలో చెత్త తొలగిస్తున్న దృశ్యం


విజయవాడలో మంచినీటి కష్టాలు


విజయవాడలో దుస్తులు ఆరబెట్టుకుంటున్న దృశ్యం


విజయవాడలో దుస్తులు ఆరబెట్టుకుంటున్న దృశ్యం


విజయవాడలో కట్టుబట్టలతో మిగిలిన కుటుంబం


కంకిపాడు మండలంలో పర్యటిస్తున్న కలెక్టర్ బాలాజీ, ఎంఎల్ఎ బోడే ప్రసాద్


విజయవాడలో వరద బాధితులకు సాయం అందిస్తున్న దృశ్యం


తిరువూరులో పంట పొలాలు పరిశీలిస్తున్న దృశ్యం


వీరులపాడులో పాడైన పంటలు పరిశీలిస్తున్న రైతులు


ఘంటసాల మండలంలో పాడైన పంటలు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్


గంపలగూడెం మండలంలో పంటలు పరిశీలిస్తున్న అధికారులు

వర్షాలు, వరదలతో రైతు కంట కన్నీరు

ధ్వంసమైన రోడ్లతో ఇబ్బందులు

ప్రజాశక్తి - కంచికచర్ల : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, కృష్ణానది, మునేరుకు వచ్చిన వరదల వల్ల కంచికచర్ల మండలానికి భారీ నష్టం వాటిల్లింది. మునిగిన ఇండ్లు, చెరువులను తలపిస్తున్న పంట పొలాలు, తెగిపోయిన చెరువుగండ్లు, కొట్టుకుపోయిన రోడ్లను వెరసి ఈ ప్రాంతంలో ప్రజల జీవితాన్ని కకావికలం చేశాయి. భారీ వర్షాలకు పొలాలలో నీరు నిలిచి పంటలు మునిగిపోయి పాడైపోగా, వరదల కారణంగా పలుచోట్ల పంటలు కొట్టుకుపోయాయి. మొత్తం మీద భారీ వర్షాలు వరదలు రైతులకు కడగండ్లు మిగిల్చాయి. మునిగిన పంట పొలాలను చూసి రైతు గుండె చెరువైంది. వర్షాలు లేక పంటలు పండక నష్టాలు చవిచూస్తున్న రైతాంగానికి, ఈ ఏడాది బాగా వర్షాలు పడ్డాయి. పంటలు సమృద్ధిగా పండుతాయని ఆశించిన అన్నదాతలకు తమ పంటలు కృష్ణార్పణం కావడంతో దిక్కుతోచక అల్లాడుతున్నాడు. వారం రోజులపాటు నీళ్లలో మునిగి నానిపోయిన పంటలు కుళ్ళి దుర్వాసన వెదజల్లుతున్నాయి.

కంచికచర్ల మండలంలో ఈ ఏడాది 7491 హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగు చేయగా, 3562 హెక్టార్లలో పంటలు మునిగిపోయి నష్టం వాటిల్లంటూ వ్యవసాయ అధికారులు తెలిపారు. వరి 747 హెక్టార్లలోను, మొక్కజొన్న 508 హెక్టార్లలోను, పత్తి 1126 హెక్టార్లలోను, పెసలు 718 హెక్టార్లలోనూ మినుములు 463 హెక్టార్లలో పంటలు మునిగిపోయినట్లు అధికారులు ప్రాథమిక అంచనాలు తయారు చేశారు. కోట్లాది రూపాయల మేర పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ప్రస్తుతం వరదలు తగ్గుముఖం పట్టడంతో వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది క్షేత్ర పర్యటనలు జరిపి, నష్టపోయిన పంట వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

తెగిన చెరువులు, కొట్టుకుపోయిన రోడ్లు

భారీ వర్షాలు వరదల కారణంగా మండలంలో వివిధ శాఖల అధీనంలో రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది.. చెరువులకు గండ్లు పడ్డాయి.. రోడ్లు కొట్టుకుపోయాయి.. పలుచోట్ల రోడ్లకు గుంతలు పడి నామరూపాల్లేకుండా పోయాయి. మండలంలో రోడ్లు భవనాలు శాఖ అధీనంలోని రహదారులు వర్షాలకు వరదలకు పూర్తిగా దెబ్బతిన్నాయి. పరిటాల గని ఆత్కూరు వెళ్లే రహదారి నాలుగు చోట్ల నాలుగు అడుగుల మేర గండ్లు పడి రహదారి 200 మీటర్ల మేర అద్వానంగా తయారైంది. కంచికచర్ల నుండి అమరవరం వెళ్లే రోడ్డు పాడైపోయింది. పట్టణంలో


చెరువును తలపిస్తున్న పంట పొలాలు

జుజ్జూరు వెళ్లే రహదారి కిలోమీటర్ మేర నడవడానికి వీలు లేకుండా కొట్టుకుపోయింది. దొనబండ నుండి కీసర వెళ్లే మార్గం 10 కిలోమీటర్ల మేర పూర్తిగా అధ్వానం అయింది. కంచికచర్ల చెవిటికల్లు మార్గం కిలోమీటర్ మేర ధ్వంసం అయింది. తక్షణం తత్కాలిక మరమ్మత్తుల కోసం కోటి రూపాయల పైగానే ఖర్చు అవుతుందని ఆర్ అండ్ బి ఏఈఈ సురేష్ తెలిపారు. అదే విధంగా పంచాయతీరాజ్ శాఖ అధీనంలోని రహదారులు సైతం అద్వాన్న దశకు చేరుకున్నాయి. పేరకలపాడు గండేపల్లి రహదారి పూర్తిగా గోతులు ఏర్పడ్డాయి. బత్తినపాడు, మొగులూరు, గొట్టుముక్కల నుండి నరసింహ రావు పాలెం వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఏనుగ గొడ్డు వాగు పొంగిపొర్లాటంతో కల్వర్టు దెబ్బతిన్నది. ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులకు కోటి రూపాయలు పైగా అవుతుంది. పూర్తిస్థాయిలో శాశ్వత రహదారుల నిర్మాణానికి నాలుగు నుండి ఏడు కోట్ల మేరకు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాలు తయారు చేస్తున్నారు.

సిటిజన్ గ్రూప్ ఆఫ్ సోషల్ కాన్సెన్సెస్ ఆధ్వర్యాన

2,500 మందికి డ్రై ఫ్రూట్స్, మిలేట్ ఫుడ్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : విజయవాడ సిటిజన్ గ్రూప్ ఆఫ్ సోషల్ కాన్సెన్సెస్ ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం





ఆహారాన్ని అందించారు. విజయవాడ నగరంలో వరద ప్రభావిత ప్రాంతాలైన కండ్రిక, పాయకాపురంలో ఇంకా వరద ముంపులోనే ఉన్న వారి నివాసాల వద్దకు వెళ్లి డ్రై ఫ్రూట్స్, మిలేట్ ఫుడ్ పాకెట్లను సిపిఎం నేతలు చిగురుపాటి బాబురావు, దోనేపూడి కాశీనాథ్ చేతులమీదుగా 2500 మందికి పంపిణీ చేశారు. పది రోజులుగా వరద ముంపులోనే ఉన్న వారిని ఆదుకోవాలని ఉద్దేశంతోనే సిపిఎం నేతల సహకారంతో వరద బాధితులకు ఆహారాన్ని అందించినట్లు సిటిజన్ గ్రూప్ ఆఫ్ సోషల్ కాన్సెన్సెస్ ఆర్గనైజరు వల్లూరు నాగబాబు, దోనేపూడి ఆజాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు నాగబాబు, భార్గవ్, వసంత్, శివాజీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి రిటైనింగ్ వాల్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డులో వర్షాలకు కూలిపోయిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సత్యనారాయణ, ఆలయ



ఇఒ కె.ఎస్.రామారావు, ఇంజినీరింగ్ నిపుణులతో కలిసి ఇటీవల భారీ వర్షాల కారణంగా ఘాట్ రోడ్ వద్ద కొండ చరియలు పడి రిటైనింగ్ వాల్ (నేషనల్ హైవే ఆనుకొని) పడిపోయిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - భవానీపురం : వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉచితంగా నిత్యావసర సరు కులను పంపిణీ చేయడం పట్ల వరదబాధిత ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారని జనసేన నాయకులు ఆవుల ప్రసాద్ చెప్పారు. మంగళవారం 43వ డివిజన్‌లో వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో ఆవుల ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవుల ప్రసాద్ మాట్లాడారు. 25 కిలోల బియ్యం, పాలు, పప్పు, ఉల్లిపాయలు, బంగాళదుంపలు, మ్యాగీ, ఆయిల్ ప్యాకెట్లు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శిరిడి పాల్గొన్నారు.



నవంబర్లో అంతర్జాతీయ సహకార సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అంతర్జాతీయ సహకార ఉద్యమ సంస్థ అయిన ఇంటర్నేషనల్ కో ఆపరేటివ్‌ఆలయన్స్ (ఐసిఏ) ఆధ్వర్యంలో నవంబరులో అంతర్జాతీయ సహకార సదస్సు నిర్వహించేందుకు కృషిచేస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఎం. రామ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఐసిఏ బోర్డు సమావేశంలో సదస్సు నిర్వహణకు సంబంధించి ప్రణాళికలను రూపొందించారని ఎక్కడ, ఎపుడు నిర్వహించేది త్వరలో తెలియచేస్తారని తెలిపారు.

ప్రతి ఇంటికీ లక్షల్లో నష్టం

ప్రజాశక్తి - భవానీపురం : బుడమేరు వరద ప్రభావంతో ప్రతి ఇంటిలోనూ లక్షలాది రూపాయల ఆస్తి నష్టం జరిగిందని, వారిని ఆదుకోవాని మాజీ మంత్రి, వైఎస్‌ఆర్‌సిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక 43వ డివిజన్ ఊర్మిళానగర్ ప్రాంతంలో మంగళవారం మాజీ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు స్థానిక డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి, శాసన మండలి సభ్యులు రుహుల్లాతో కలిసి ముంపు ప్రాంతాల్లో పర్యటించారు.

మునిగిన పంట పొలాల పరిశీలన

ప్రజాశక్తి - వీరులపాడు : అధిక వర్షాల వలన పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు రైతుల సంఘం డిమాండ్ చేసింది. వీరులపాడు మండలం వీరులపాడు, దొడ్డదేవరపాడు గ్రామాలలో అధిక వర్షాల వలన నీట మునిగిన పంట పొలాలను కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి మాట్లాడుతూ మండలంలో ప్రధానంగా వరి ప్రత్తి మొక్కజొన్న పంటలకు తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. నష్టపోయిన పంట పొలాలను వెంటనే ఎన్యుమరేషన్ చేసి నష్ట పరిహారం అందించి రైతులను, కౌలు రైతులను వ్యవసాయ కూలీలను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పల్లె కంటి బాబు, హరిబండ్ల నాగయ్య, సరిమల్ల పుల్లయ్య, సరిమల వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు : తిరువూరు మండలం పీటీ కొత్తూరు గ్రామంలో తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంట పొలాలను గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు. వరద ముంపునకు గురైన పొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి, పాక్షికంగా దెబ్బతిన్న పంటలు కోలుకోవడానికి రైతులకు తగు సూచనలు చేశారు. పంట పూర్తిగా నష్టం జరిగిన ప్రాంతంలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. పాక్షికంగా దెబ్బతిన్న ప్రత్తి పంటకు వర్షం తగ్గిన వెంటనే ఎకరానికి 25 కిలోల యూరియా, 25 కిలోల పొటాష్ ఎరువులను అందించాలని, ఆ తర్వాత కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటర్ నీటికి 3 గ్రాములు చొప్పున కలిపి నేల తడిచేలా మొక్కలపై పిచికారి చేయాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్ కష్ణంరాజు, డాక్టర్ బి.వెంకటేశ్వర్లు, డాక్టర్ పి.ఎన్. శివప్రసాద్, డాక్టర్ ఎన్ రాజశేఖర్, తిరువూరు మండల వ్యవసాయాధికారి పి.పద్మ, ఎంపిడిఒ భాగ్యలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

గంపలగూడెం : మండలంలో తోటమూల-పెద్ద కొమెర గ్రామంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు వరదకు గురైన పొలాలను సందర్శించి, అంటనష్ట అంచనాలు పారదర్శకంగా వేయాలి అన్నారు. పాక్షికంగా దెబ్బతిన్న పంటలు కోలుకోవడానికి తగు సూచనలు చేశారు.

వత్సవాయి : మండలంలోని పాత వేమవరం, లింగాల, ఆలూరుపాడు, కన్నె వీడు, ఇందుకుపల్లి, చిట్యాల సింగవరం తదితర గ్రామాల్లో తుఫాన్ కారణంగా వచ్చిన వరదలకు పొలాలు నీట మునిగిపోయాయి. వరి నాట్లు వేసి రెండు నెలల అవ్వటంతో కలువు తీసే తరుణంలో ఏపుగా పెరుగుతున్న తరుణంలో తుఫాన్లు కారణంగా వరి పొలాలు నీటి మునిగిపోయాయి. వరదలకు ఇసుక మేట వేయడంతో వరి మొక్కలు సైతం నీటిలో మునిగిపోయాయి.

వాగువద్ద తూములు ఏర్పాటు

ప్రజాశక్తి విసన్నపేట : విద్యార్థులకు, గ్రామస్తులకు రాకపోకలకు మార్గంగా ఉన్న వాగుకు మంగళవారం మరమ్మతులు నిర్వహించారు. దీంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్న వారికి ఊరట కలిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ విస్సన్నపేట ఆధ్వర్యంలో ప్రముఖ కాంట్రాక్టర్ అయిన లయన్ ఎన్‌టి.వెంకటేశ్వరరావు దాతృత్వంతో ఆ వాగు దగ్గర సొంత నిధులతో తూములు ఏర్పాటు చేయించారు. గ్రామ ప్రముఖులు, టిడిపి మండల అధ్యక్షులు మట్టా వేణు గ్రావెల్‌ను సమకూర్చారు.

విరాళాల సేకరణ

జగ్గయ్యపేట : పట్టణం, మండలంలోని వరద బాధితులను ఆదుకోవాలని కోరుతూ మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ మండలంలోని ఇటీవల వచ్చిన వరదల వలన ఎంతో పంట, ఆస్తి నష్టం జరిగిందని, ఇటువంటి సంఘటన జరగటం దురదృష్టకరమని బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు స్పందించి విరాళాలు అందజేసి వరద బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ విరాళాల్లో 2,460 రూపాయలు వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కాకనబోయిన లింగారావు, షేక్ మేరా సాహెబ్, కోటా రవికుమార్, ముల్లంగి కరుణ, దంతాల వెంకటేశ్వర్లు, బుసమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - భవానీపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం గొల్లపూడి కరకట్టలో వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున అందిస్తున్న నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ ఎంఎల్‌ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్, పాణ్యం ఎంఎల్‌ఎ గౌరు చరితా రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే పాల్గొన్నారు.

బియ్యం అందజేత

జగ్గయ్యపేట : వరద బాధితుల కోసం సిపిఎం ఆధ్వర్యంలో బుధ, గురువారాలు భోజన ఏర్పాట్లు చేయనున్నారు. ఇందుకు గానూ దాతలు కారు మెకానిక్ సయ్యద్ మస్తాన్, బివి రావు లు చెరో 25 కేజీలు బియ్యం, చిట్టిప్రోలు సైదారావు ఇస్తరాకులు, గ్లాసు లు, బీ నాగేశ్వరరావు కందిపప్పు, చింతపండు అందజేశారు.

బజాజ్ కస్టమర్లకు బీమా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద ప్రభావితం వల్ల నష్టపోయిన తమ వినియోగదారులకు బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సత్వర సహాయాన్ని అందించనున్నట్టు సంస్థ ప్రతినిధి ఎల్.రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఈ క్లిష్ట సమయాల్లో తన కస్టమర్లు తిరిగి కోలుకోవడానికి సకాలంలో, సమర్థవంతమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్లను అందించి వారి పట్ల తమ నిబద్ధతను తెలుపుతున్నట్టు చెప్పారు. హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవాంతరాలు లేకుండా క్లెయిమ్‌ల ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కస్టమర్ సపోర్ట్ కోసం అత్యవసర టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ 1800 209 7072 ఏర్పాటు చేశామని చెప్పారు.

మహిళల సాయం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఐశ్వర్య గ్రాండ్ అపార్ట్మెంట్ మహిళలు వరద బాధితులకు సాయంగా నిలిచారు. స్థానిక వెస్ట్ ఇబ్రహీంపట్నం, గాజుల పేట, జూపూడి పరిసర ప్రాంతాల్లో వరద ముంపునకు గురై వరద నీటిలో నివసిస్తున్న కొన్ని కుటుంబాలకు సరుకులు అందించారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని బూదవాడ గ్రామంలో మంగళవారం జరిగింది. బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం బూధవాడ గ్రామానికి చెందిన లావుడియా నాగేశ్వరరావు (55) ఇటీవల వచ్చిన వరదలలో బురదను శుభ్రపరుస్తుండగా విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. మృతునికి ఇద్దరు భార్యలు, ఇద్దరు పిల్లలున్నారు. మతుని భార్య లావుడియా పీంతిలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి అనంతరం బంధువులకు అప్పగించారు. మృతుని కుటుంబానికి రూ.25 లక్షలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. జగ్గయ్యపేట పట్టణ, మండల కార్యదర్శి సోమోజు నాగమణి, నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, తదితరులు సానుభూతి తెలిపారు.

టిడిపి నాయకుడు దుర్గారావు మృతి

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక విద్యాధరపురంలోని వరద బాధితుల సహాయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వస్తున్న 44వ డివిజన్ టిడిపి నాయకులు కిలాని దుర్గారావు (51) మంగళవారం మధ్యాహ్నం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. ఆయనకు భార్య, ఇరువురు కుమార్తెలు వున్నారు. వరద బాధితులకు మంగళవారం మధ్యాహ్నం వరకూ సహకరిస్తూ వచ్చిన దుర్గారావుకు హఠాత్తుగా గుండెపోటు రావడంతో వెంటనే ఆయనను హాస్పిటల్‌కు తరలించినా మృతిచెందారు. ఆయన మృతికి 44వ డివిజన్ టిడిపి అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ సింగ్, నాయకులు నివాళు లర్పించారు.

ఆహార పంపిణీ కేంద్రాలకు నున్న నుండి బియ్యం

ప్రజాశక్తి - విజయవాడ : వరద బాధితులకు విజయవాడలో సిపిఎం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భోజన శిబిరాలకు రూరల్ మండలం నున్న నుండి మంగళవారం 17 టిక్కీల బియ్యం అందించారు. జి.చిన వెంకటరెడ్డి, పోలారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ శివరాం, భీమవరపు లక్ష్మీకాంతమ్మ, ఢిల్లీ వెంకటేశ్వరరావు, జివి.రంగారెడ్డి, కే శ్రీనివాసరెడ్డి, అన్నే గంగాధరరావు, కిరణ్, గుంటక అంజిరెడ్డి తదితరులు సహకరించారు.

రూ.2 వేల సాయం

విజయవాడ వాంబే కాలనీ భోజనం పంపిణీలో సేవలందిస్తున్న రేవతి, కీర్ అనే యువతులు 1000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం కూడా అందజేశారు. ఈ మొత్తాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావుకు అందజేశారు.

కార్మికుల తొలగింపు దుర్మార్గం

ప్రజాశక్తి-ఉంగుటూరు : అధికారం ఉంది కదా అని అక్రమంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులను తొలగించడం దుర్మార్గం అని సిఐటియు మండల కార్యదర్శి కడవకొల్లు రామరాజు అన్నారు. మంగళవారం ఉంగుటూరు ఎం ఇ ఓ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా జరిగింది. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా తేలప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకురాలిగా పనిచేస్తున్న చాలీచంటిని విధులు నుండి వైదొలగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఇచ్చిన నోటీసు వెనుక కుట్ర కోణం దాగి ఉందన్నారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.వి.లక్ష్మణస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వర రావు, పులి శ్రీనివాసరావు, మధ్యాహ్న భోజన పథకం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : పులిగడ్డలోని ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు విష జ్వరాలతో బాధపడుతున్నారు. పాఠశాలలో చదువు తున్న 25 మందికి పైగా తీవ్ర జ్వరాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. రాకనూరుకు చెందిన పిహెచ్సి వైద్యులు 450 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఐదుగురు విద్యార్థులను వారి తల్లిదండ్రులు హాస్టల్ నుండి ఇంటికి తీసుకెళ్లారు. వేకనూరు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రాహుల్ ప్రభాకర్ నేతత్వంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు కొనసాగుతున్నాయి. వైరల్ జ్వరాలు అని భావించి వైద్య శిబిరం ఏర్పాటు చేయించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కుమార్ తెలిపారు.

రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - పెదపారుపూడి: వరద బాధితుల సహాయార్థం పెదపారుపూడి గ్రామ సర్పంచ్ గారపాటి శ్రీలక్ష్మి, గారపాటి వీరనాగబాబురావులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కలసి లక్ష రూపాయలు చెక్కును మంగళవారం అందించారు. వింజనంపాడు గ్రామంలో 150 మంది బాధితులకు మోపర్రు ఎంపీటీసీ సభ్యురాలు మద్దాల జ్యోతి తన సొంత నిధులు వెచ్చించి భోజనం ఏర్పాటు చేశారు.

మంచినీటి పైప్‌లైన్‌కు లీకులు

ప్రజాశక్తి - మొవ్వ : ఐలూరు నుండి నిడుమోలు వరకు వెళ్ళుచున్న మంచినీటి పైప్ లైనుకు చినుముత్తేవి మురుగు కాలువ వద్ద లీకులు ఏర్పడి వధాగా మంచినీరు పోతుంది. దిగువ గ్రామాలకు గత వారం రోజుల నుంచి భారీ వర్షాల వల్ల వరదల వల్ల మంచినీరు సక్రమంగా రావటం లేదు. కావున సంబంధిత అధికారులు పరిశీలించి లీకులు సరిచేసి దిగువ గ్రామాలకు మంచి నీటి సరఫరా సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మున్సిపల్ కార్మికులకు నోటీసులు ఉపసంహరించుకోవాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : బుడమేరు వరదలతో నిండా మునిగిన విజయవాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్మికులు వందలాది మందికి విధులకు రాలేదని సాకుతో, ఉద్యోగాల నుంచి తొలగిస్తామని నోటీసులు జారీ చేయటం అమానుషమని, వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ బుడమేరు వరద తో వందలాది మంది మున్సిపల్ అప్కాస్, డ్వాక్రా, కాంట్రాక్టు, పర్మినెంట్ సిబ్బంది ఇళ్ళు పూర్తిగా నీట మునిగాయన్నారు. కట్టు బట్టలతో మిగిలారన్నారు. ఇప్పటివరకు వారిని ఆదుకున్నది లేదన్నారు. రోడ్ల పైన,వివిధ ప్రాంతాల్లో వారు తలదాచుకున్నారన్నారు. ఇంకా ఇళ్లల్లో నీరు తగ్గలేదన్నారు. ఒకవైపున ఇళ్ల వద్ద ఉండి నిత్యవసర సరుకులు తీసుకోవాలని, ఆస్తి నష్టంపై జరిగే ఎన్యూమరేషన్‌కు సహకరించాలని అధికారులు ప్రకటించారన్నారు. మరోవైపు రవాణా సౌకర్యాలు లేవన్నారు. రాష్ట్రం నలుమూల నుండి వచ్చిన వేలాది మంది మున్సిపల్ కార్మికులు వరద ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. అయినప్పటికీ నిండా మునిగిన కార్మికులను వేధించటం, బెదిరించడం శోచనీయమని అన్నారు. 15 రోజుల పాటు జీతంతో కూడిన సెలవులు ప్రకటించాలన్నారు..నోటీసులు రద్దు చేయకపోతే కార్మికులు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టవలసిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

సిపిఎం నాయకుడు నందమూరి మృతి

ప్రజాశక్తి-గన్నవరం: బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు నందమూరి బాబురావు మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారు. ఆయన మతదేహాన్ని సిపిఎం మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు, పార్టీ మండల నాయకులు జె ఏసు పాదం, నల్లి ఆంజనేయులు, అబ్దుల్ బారి, గ్రామ శాఖ కార్యదర్శి రవీంద్ర సిపిఎం పార్టీ గ్రామ సభ్యులు మదన్ మోహన్ లు సందర్శించి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం గ్రామంలో జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. గ్రామంలో జరిగిన పార్టీ ఉద్యమాల్లో ఆయన ముందు నిలిచే వారిని బేతా శ్రీనివాసరావు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సిఎంఆర్ఎఫ్‌కు లక్ష సాయం

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామానికి చెందిన సన్నకారు రైతు కసుకుర్తి రాధాకష్ణమూర్తి 85సంవత్సరాల వయసులో తనకొచ్చిన కొద్దిపాటి పొలంలో వ్యవసాయం చేస్తూ దాచుకున్న సొమ్మును ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి పిలుపు మేరకు స్పందించి వరదబాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) కి మంగళవారం విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో చంద్రబాబు నాయుడుని కలిసి లక్షరూపాయల చెక్ అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పి.ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల ధశరధరామయ్య, ఎన్.ఆర్.ఐ తుమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పిసిసి ప్రధాన కార్యదర్శిగా మోహన్‌రావు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు :

రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మొవ్వా మోహన్ రావు నియమితులయ్యారు. మంగళవారం మండలంలోని పెనమకూరు గ్రామంలో ఆయన స్వగహంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ కమిటీ తనను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనకిచ్చిన బాధ్యతలను నెరవేర్చడానికి, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కషి చేస్తానన్నారు. గతంలో కూడా పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశానని, ఆ అనుభవంతో పార్టీని ముందుకు నడిపిస్తానని అన్నారు.

సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాశక్తి - కంకిపాడు

కంకిపాడు, తోట్లవల్లూరు, పెనమలూరు, విజయవాడ రూరల్ మండలాలో ఉన్న టీచర్స్ కోపరేటివ్ సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. సొసైటీ అధ్యక్షుడిగా ఇంటూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా పీకా ఇమ్మానుయేలు, కార్యదర్శిగా కె.కెజియ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా బి.మౌలాల్, అబ్దుల్ ఖాలిక్, మీర్జా.హాసనైన్, పి వెంకటేశ్వరరావు,పిడి ప్రసాదరావు, జి జయరాజు, బి.సునీత,కె.జె. మోహన్ రావులు ఎన్నికయ్యారు. ఎస్టియు కష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి డి చంద్రశేఖర్, ఆర్థిక కార్యదర్శి కే మాధవరావు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో తొలగని నీరు

ప్రజాశక్తి-ఉయ్యూరు : మండలపరిధి పలు గ్రామాల పొలాల్లో వరిపైరు నీటమునిగి ఉంది. ఇటీవల కురిసిన అధిక వర్షాలకు తోడు ఎగువనుంచి వచ్చిన నీటితో పొలాలు ముంపుకు గురై వరిపైరు కు నష్టం వాటిల్లింది. వీరవల్లి, పొట్లపాడు, గండిగుంట గ్రామాల పరిధిలో పొలాల్లో నీరు ఇప్పటి వరకు తగ్గకపోవడంతో వరి పైరు కుళ్ళిపోతుంది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి వరి నాట్లువేసి పైరు పెరుగుతున్న దశలో



ముంచుకొచ్చిన వర్షాలు రైతులను కోలుకోకుండా చేశాయి. పొలాల్లో ఇప్పటికీ నీరు తగ్గకపోవడం మురుగుకాల్వ లు పూడుకుపోవడమే అని రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. పంటలెక్కలు కట్టి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. 521 ఎకరాల్లో వరిపంట నష్టం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉయ్యూరు మండల పరిధిలో 521 ఎకరాల్లో వరిపం ట ముంపుకు గురైనట్టు మండల వ్యవసాయ అధికారి నీస్సీగ్రేస్ తెలిపారు. పొలాల్లో ఇప్పుడే నీరు తగ్గుతుందని తెలిపారు.

పలుచోట్ల సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : దహించు అగ్ని మినిస్ట్రీస్‌ఆధ్వర్యంలో ఫాథర్ థామస్ నిర్వహణలో వరద బాధితులకు నిత్యావసర వస్తువులు, వస్త్రాలు, వంట సామాగ్రిని మంగళవారం పంపిణీచేశారు.రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి నారాయణ, చేతుల మీదుగా ఫాథర్ థామస్ పంపిణీచేశారు. సింగ్‌నగర్, వాంబేకాలనీ, రాజరాజేశ్వరిపేట, చిట్టినగర్, పైపులరోడ్డు, రాజీవ్ నగర్, ప్రాంతాలలో సుమారు 4వేల లగేజ్ బ్యాగులను అందచేశారు. దుప్పట్లు, షర్ట్సు, చీరలు, ఇతర అవసరమైన సామాగ్రిని అందచేసినట్లు ఫాథర్ థామస్ తెలిపారు. గత వారం రోజులుగా తమ సంస్థ ఆధ్వర్యంలో వరద బాదితులకు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వారికి అవసరమైన వస్తువులను అందిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి అమర్లపూడి శేఖర్,లయన్ ఎక్స్‌టెన్షన్ చైర్‌పర్సన్ పేరికల క్రిస్టోఫర్, ఆల్‌మైటీ క్లబ్ సభ్యులు ఆశీర్వాదం, పాస్టర్ జోసెఫ్ అలెక్స్, ఆనంద్ సునీల్ పాల్గొన్నారు.

బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పది రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పాలేరు, మున్నేరు, వేపల వాగు పొంగటం వల్ల పట్టణంలోని కొన్ని ప్రాంతాలు, మండలంలోని బూదవాడ, రెడ్యానాయక్ తండా, బలుసుపాడు, గరికపాడు, తక్కెళ్ళపాడు తదితర గ్రామాల్లో వరద బీభత్సం వల్ల పంట, ఆస్తి నష్టం వాటిల్లిందని వెంటనే అధికారులు స్పందించి ఆస్తి, పంట నష్టాలను అంచనా వేసి నష్టపరిహారాన్ని అందించాలని సిపిఎం జగ్గయ్యపేట పట్టణ, మండల కార్యదర్శి సోమోజు నాగమణి కోరారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం వరదల వల్ల నష్టపోయిన వారికి తగిన పరిహారం వెంటనే అందించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహశీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కాకనబోయిన లింగారావు, కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



నది ప్రజా రక్షణ గోడను పటిష్ట పరచాలి : సిపిఎం

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణలంక ప్రాంతాన్ని, నగరంలో ఎన్నో కుటుంబాలను కాపాడిన ప్రజా రక్షణను పటిష్టపరచాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అన్నారు. సిపిఎం 21వ డివిజన్‌లో కోదండరామా ఘాట్ నుండి వారధి వరకు కృష్ణానదిపై కట్టిన రిటైనింగ్ పరిసర ప్రాంతాల్లో సిపిఎం బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 40 ఏళ్ళ సుదీర్ఘ ప్రజా పోరాట ఫలితం ఈ రక్షణ గోడ అన్నారు. కోదండ రామా ఘాట్ నుండి వారధి లోపు కనీసం 10 చోట్ల గోడ నెర్రలిచ్చిందన్నారు. పై నుండి నీటి వైపు క్రిందికి సుమారు 15 అడుగులు వరకు నెర్రలున్నాయన్నారు. నీటిపారుదల అధికారులు పరిశీలించి నిపుణులతో కమిటీ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుప్పాల కృష్ణ, నగర నాయకులు కోరాడ రమణ, స్థానిక నాయకులు తాడి రమణ, శివాజీ పాల్గొన్నారు.

విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సాయం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.. ఇటీవల సంభవించిన వరదల్లో నష్టపోయిన బాధితులకు అండగా నిలిచింది. ముఖ్యమంత్రి సహాయ నిధికి హాస్పిటల్ ఛైర్మన్, ప్రఖ్యాత నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జి.శరత్ బాబు రూ.5 లక్షల విరాళాన్ని అందజేశారు. డాక్టర్ జి.శరత్ బాబు, డాక్టర్ జి.ప్రశాంతి దంపతులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలిసి రూ.5 లక్షల విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. డాక్టర్ జి. శరత్ బాబు మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న సిబ్బందికి రూ.6 లక్షలతో సహాయ కార్యక్రమాలను చేపట్టామన్నారు.

బెంగాల్ బంద్‌కు ఏపీ లారీ ఓనర్స్ మద్దతు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్: పశ్చిమ బెంగాల్‌లో ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్ బెంగాల్ ట్రక్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 నుంచి 3 రోజులపాటు జరిగే లారీల బంద్‌కు మద్దతు ఇస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి. ఈశ్వరరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన లారీలను బెంగాల్ పంపవద్దని లారీ యజమానులను ఆయన కోరారు. పోలీసులు, రవాణా అధికారుల వేధింపులకు నిరసనగా బెంగాల్ రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 11, 12, 13 తేదీల్లో మూడు రోజులపాటు రవాణా వాహనాలు పూర్తిగా నిలుపుదల చేస్తున్నారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసుల వేధింపులు, విపరీతమైన ఓవర్ లోడింగ్ పన్నులు తదితర అంశాలకు వ్యతిరేకంగా ఆ రాష్ట్రంలో బంద్ నిర్వహిస్తున్నారు.

ఆర్‌కె విద్యార్థికి సివిల్ కోర్ కంపెనీలో ఉద్యోగం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం, కేతనకొండ ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో చదువుతున్న మసనం రాజేష్, సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్‌కి చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థి హైదరాబాద్‌కి చెందిన ప్రణీత్ ఇన్నోవేటివ్స్ ఎల్ఎల్‌పి, ఎ.యూనిట్ ఆఫ్ ప్రణీత్ గ్రూప్ అనే కంపెనీలో తమ కళాశాలలో చదువుతున్న మసనం రాజేష్‌కి అవకాశం కల్పించడం ఆనందదాయకమని, ఆర్కేలో కోర్ బ్రాంచెస్‌లో చదివే ప్రతి విద్యార్థికి ఒక కోర్ కంపెనీలో ఉపాధి అవకాశం కల్పించడం తప్పనిసరి అని ప్రిన్సిపల్ డాక్టర్ కొండ్రగుంట రామకృష్ణయ్య పేర్కొన్నారు.

క్రికెట్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : 2024 జనరల్ ఎలక్షన్ లో టైంలో ఇచ్చిన హామీ ప్రకారం శ్రీరాంపురంలో యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ టీడీపీ నాయకులు వెల్ది రాంబాబు, కవులూరి నరసయ్య, యార్లగడ్డ సత్యనారాయణ , కట్టా భాస్కర్ రావు, శ్రీరాంపురం టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ బండ్లమూడి జగదీష్, రెడ్డిగూడెం మండలం ఐటీడీపీ కోఆర్డినేటర్ జుంజునూరి రాజా, శ్రీరాంపురం టీడీపీ యూత్ లీడర్స్ నాదెళ్ల రాంబాబు పాల్గొన్నారు.

బూదవాడ ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : పది రోజుల నుండి కురుస్తున్న వర్షాలు, పాలేటి వరద వల్ల బూదవాడలోని పెద్దమ్మ గుడి పరిసరాల్లో ఉన్న ఎస్టీ కాలనీ పూర్తిగా నీట మునగడంతో మూడు రోజులపాటు నీటిలోనే గడుపుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ అన్నారు. ఇప్పటి వరకు భోజనం, మంచినీరు వివిధ సంస్థలు ఏర్పాటు చేశాయని తెలిపారు. ఇన్నిరోజులైనా బాధితులకు ఎటువంటి సహాయం ప్రభుత్వం నుండి అందకపోవడం శోచనీయమన్నారు. పిల్లలు, వద్ధులు ఆహారం, త్రాగునీరు కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మళ్ళీ వర్షాల ప్రకటనతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం నుండి కనీసం పది రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు, అవసరమైనవారికి మందులు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. ఇబ్రహీంపట్నం, కంచికచర్ల మండలాల్లోని వలస కార్మికులు (ఒరిస్సా,ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన) అధిక సంఖ్యలో ఉన్నారు. వీరు దొనబండ, పరిటాల ప్రాంతాల్లో కంకరు క్వారీల్లో కార్మికులుగా పనిచేస్తున్నారనీ, భారీ వర్షాల వల్ల 10రోజులుగా పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారిలో చాలా మందికి రేషన్ కార్డు , ఆధార్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వం నుంచి వచ్చే రేషన్, మిగిలిన నిత్యవసర సరుకులు అందించాలని కోరారు. ప్రభుత్వం ఇస్తున్న నిత్యావసర సరుకులను తీసుకునేందుకు వచ్చి విద్యుత్ షాక్‌తో మృతిచెందిన కంద్రికకు చెందిన పినిశెట్టి నాగేంద్ర బాబు కుటుంబానికి రు.25 లక్షలు పరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. చెరువులకు పడ్డ గండ్లను పూడ్చాలని కోరారు. రైతులను ఆదుకోవాలని, కాలువ తెగటానికి కారకులపై తగిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో కాలువ పూడకుండా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

వరద బాధితులకు అండగా సిపిఎం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :

ఇబ్రహీంపట్నం ఫెర్రీ రామాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆహార శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ అన్నారు. ఆహార శిబిరానికి మంగళవారం వచ్చిన ఆయన మాట్లాడుతూ వరద బాధితులు పనులు లేక తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడు రోజులుగా వందలాది మందికి ఇబ్రహీంపట్నం గాజుల పేట, ఇసుక రేవులు, ఫెర్రీ రామాలయం వద్ద, సెంటు స్థలాల్లో భోజనాలు నిరంతరాయంగా సిపిఎం కార్యదర్శి ఎం. మహేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కొందరు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కొద్ది మంది సహకరిస్తున్నారని, మరి కొంతమంది సహాయ సహకారాలు అందిస్తే ఇబ్రహీంపట్నం ఫెర్రీ రామాలయం వద్ద పూర్తిస్థాయి భోజనాల పంపిణీ శిబిరం, కొండపల్లి శాంతినగర్ ఇందిరమ్మ కాలనీ వాసులకు మరో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

పైడూరుపాడు, రాయనపాడు, ఈలప్రోలు, తదితర గ్రామాల్లో ఇప్పటికీ వరద నీరు ప్రవహిస్తుందన్నారు. దొనబండ పరిటాల గడ్డ మడుగు లోయ ప్రాంతాల్లో వలస కార్మికులు కంకర క్వారీలో పని చేసే వాళ్ళు ఉన్నారని వారికి కూడా ప్రభుత్వం సహాయ శిబిరాలు ఏర్పాటు చేసి భోజనాలు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్‌సి హెచ్.శ్రీనివాస్, సీనియర్ నాయకులు విఠల్ రావు, ఇర్లా కొండలరావు, బాబ్జి, వాసు, రామ సీతా, కష్ణంరాజు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ఊరుకు పటేల చిత్రం విజయోత్సవ యాత్ర



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో ఉరుకు పటేల చిత్ర యూనిట్ సందడి చేసింది. చిత్రం విజయోత్సవ యాత్రలో భాగంగా లబ్బీపేటలోని ఒక హోటల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హీరో తేజస్ కంచర్ల మాట్లాడుతూ సెప్టెంబర్ 7వ తేదీ వినాయక చవితి సందర్భంగా విడుదల చేసిన ఊరుకు పటేలా చిత్రానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ చిత్రంలో లవ్, కామెడీ, థ్రిల్లర్ అంశాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణతో పాటు ఆంధ్ర రాష్ట్రంలో కూడా విజయోత్సవ యాత్ర నిర్వహిస్తున్నామని ప్రేక్షకులను థియేటర్స్‌లో కలిసి చిత్రాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు చెబుతున్నట్లు వివరించారు. దర్శకుడు వివేక్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని తీశారన్నారు. అనంతరం హీరోయిన్ కుష్బు చౌదరి మాట్లాడుతూ తన మొదటి చిత్రం ఉరుకు పట్టేలా విజయవంతం కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.



రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక

ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 14 సంవత్సరాల లోపల టెన్నికాయిట్ నూజివీడులో జరిగిన క్రీడల్లో విజయం సాధించినట్లు ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.రాంబాబు తెలిపారు. పాఠశాలకు చెందిన రావూరి కృత్విక్ రామ్, ఉప్పుతోళ్ల కృష్ణవేణి విజయం సాధించగా, శ్రీకాకుళంలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి కిరణ్ కుమార్, సిబ్బంది హర్షం తెలిపారు.

వరద బాధితులకు హెచ్‌సిసిబి సహాయం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో సంభవించిన వినాశకరమైన వరదలకు ప్రతిస్పందనగా, హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్‌సిసిబి) బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించినట్లు సంస్థ ఇంఛార్జి కె రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు తెలిపారు. వరద సహాయ బాధితులకు తాగునీటిని అందించడానికి పెద్ద ఎత్తున కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు.. కమ్యూనిటీ ఔట్రీచ్ కోసం కొనసా గుతున్న నిబద్ధతలో భాగంగా, హెచ్‌సిసిబి ఒక్కొక్కటి 1000 మిల్లీ లీటర్లు పరిమాణం కలిగిన 60 వేల వాటర్ బాటిళ్లను ఏపీ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్‌కు సరఫరా చేసినట్లు తెలిపారు.

వరదలో మేమూ సర్వస్వం కోల్పోయాం

పారిశుధ్య కార్మికుల ఆవేదన - షోకాజ్ నోటీసులు వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి-విజయవాడ : వరదను నివారించక పోగా, వరద వచ్చిన తరువాత కూడా సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్లపాలయిన ప్రజలను ఆదుకోవడంలో ఘోరంగా విఫలమయిన ప్రభుత్వం, ఆయా రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరు పట్ల తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. వరదలకు కొట్టుకొచ్చిన బురద మట్టి మేటవేసి, ఇళ్లల్లో దుర్వాసనతో ఉండలేక, ఈ నెల 1 నుంచి వచ్చిన వరదల బీభత్సానికి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పుట్టకొకరు...చెట్టుకొకరు అన్నట్లుగా సింగ్‌నగర్ ప్రజలతో పాటు భవానీపురం, కబేళా సెంటర్, హెచ్‌బి కాలనీ, రాణిగారితోట ఏరియాల్లో వరద బీభత్సానికి ప్రజలు గురయ్యారు. ఇటువంటి పరిస్తితుల్లో వారి కుటుంబాలను కాపాడుకునే పనిలో ఉన్న పారిశుధ్య కార్మికుల పట్ల విజయవాడ నగరపాలక సంస్థ అత్యంత కర్కోటకంగా వ్యవహరిస్తుంది. వరదల సమయములో శానిటేషన్ పనికి ఎందుకు రాలేదో వివరణ ఇవ్వాలని ఆయా డివిజన్లలోని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కార్మికులకు షోకాజ్ నోటీసులు ఇస్తున్నారు. నగర కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం అధికారులు కార్మికులను భయాందోళనకు గురి చేస్తున్నారు. సర్వం కోల్పోయిన వరద ప్రభావిత ప్రాంతాల్లోని పారిశుధ్య కార్మికుల కుటుంబాలను మునిసిపల్‌శాఖ, నగరపాలక సంస్థ అన్ని విధాలుగా ఆదుకోకపోగా, పనిలోకి రాలేదని, వివరణ ఇవ్వాలని వారిని భయాందోళనకు గురి చేస్తుండటం పట్ల బాధిత కార్మికులతో పాటు మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్, సిపిఎం నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇప్పటికయినా కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కార్మిక సంఘా లు డిమాండ్ చేస్తున్నాయి. నగరపాలక సంస్థ పరిధిలో శానిటేషన్‌తోపాటు పార్కులు, వాటర్ వర్క్స్, విద్యుత్, ఇతర ఆయా విభాగాల్లో క్షేత్రస్థాయిలో సుమారు ఐదు వేల మందికి పైగా వివిధ విభాగాల్లో కార్మికులు పని చేస్తున్నారు. వీరందరినీ తక్షణం ఆదుకోవాలని కోరుతున్నారు.

సర్వం వరదలో పోయాయి : మేకల ఈశ్వరమ్మ, శానిటేషన్ కార్మికురాలు, 62వ డివిజన్

వరదల్లో అన్ని కొట్టుకుపోయాయి. ఇంట్లో ఉన్న మంచం, ఫ్రిజ్, కూలర్, ఇతర అన్ని రకాల సామానులు దెబ్బతిన్నాయి. సుమారు లక్షకు పైగా నష్టంజరిగింది. ఇంట్లో ఐదు అడుగులకు పైగా నీరు వచ్చింది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని తమ బంధువులున్న రాణిగారితోటకు అతి కష్టంపై వరద నుంచి బయటపడి వెళ్లిపోయాం. ఈ వరద దెబ్బకు ఇల్లు శుభ్రం చేసుకోవడానికి ఏ ఒక్క ఫైరింజన్‌రాలేదు.

వరదలో మేమూ మునిగిపోయాం : ఎం భారతి, శానిటేషన్ కార్మికురాలు, 62వ డివిజన్

'వరదలో మేమూ మునిగిపోయాం. కొద్దిగా ఉంటే ప్రాణాలు కూడా పోయేవి...ఎట్లో బయటపడ్డాం. భయాందోళనతో ఇల్లొదిలి కృష్ణలంకలోని తమ ఆడబిడ్డ ఇంట్లో ఇప్పటి వరకు తలదాచుకుంటున్నాం. 31వ డివిజన్ ముత్యాలంపాడు ఏరియాలో గత నెల 30, 31 జోరున వర్షంలో కూడా పని చేశాను. ఆతరువాత ఈ నెల 2వ తేదీ నుంచి మొన్న ఆదివారం వరకు పనికి వెళ్ల లేదు. మరలా ఈ సోమ, మంగళవారం పనిలోకి వెళ్లాను. కానీ గత వారం రోజులు పనికి ఎందుకు రాలేదని వివరణ ఇవ్వాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఒక నోటీసు ఇచ్చాడు. ప్రాణాలు కాపాడుకోవడమే కష్టంగా ఉంటే...పనిలోకి ఎలా వెళ్లాలి. 62వ డివిజన్‌లో తానున్న ఇల్లు ఇప్పటికీ బురద మేటవేసింది.

వరద నుంచి ప్రాణాలతో బయటపడ్డా : చొప్పా నాగమణి, శానిటేషన్ కార్మికురాలు

శానిటేషన్ పని చేసే తమను ప్రభుత్వం, విఎంసి అన్ని విధాలుగా ఆదుకోవాలి. వరదకు ప్రాణాలతో బయటపడ్డాం. ఇల్లు మొత్తం మునిగిపోయి, సామానులు దెబ్బతిన్నాయి. ఈ వారం, పది రోజులు బంధువుల ఇళ్ల వద్ద తలదాచుకున్నాం. తమ పట్ల విఎంసి ఆదరణ చూపించాలి.